క్లుప్తంగా

టీపీసీసీ నూతన అధ్యక్షుడికి కేఎల్ఎన్ ప్రసాద్ శుభాకాంక్షలు


మహేష్‌గౌడ్‌ను సన్మానిస్తున్న కేఎల్ఎన్ ప్రసాద్

కోదాడ : టీపీసీసీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్‌ను టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్, కౌండిన్య గౌడ సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది కేఎల్ఎన్ ప్రసాద్ ఆదివారం హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేఎల్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ.. బీసీ సామాజిక వర్గానికి చెందిన మహేష్‌కుమార్‌గౌడ్‌కు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బాధ్యతలు అప్పగించడం పట్ల పార్టీ నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన నాగన్నగౌడ్

హుజూర్‌నగర్ : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ శనివారం హైదరాబాద్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వివిధ యూనియన్ల నాయకులు బి.వెంకటేశ్వర్‌రెడ్డి, నందకిషోర్, రామాంజనేయులు, మనోజ్‌కుమార్, మల్లేష్‌గౌడ్, రామకృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్, వేణు, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

డీజేలకు అనుమతి లేదు


డీజే నిర్వాహకులతో మాట్లాడుతున్న కోదాడ పట్టణ సీఐ రాము

కోదాడరూరల్ : కోదాడ పట్టణంలో గణేష్ నవరాత్రులతో పాటు ఎలాంటి కార్యక్రమాలకు డీజేలకు అనుమతి లేదని పట్టణ సీఐ రాము అన్నారు. ఆదివారం పట్టణ స్టేషన్‌లో డీజే నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ ఉత్తర్వులను అతిక్రమించి ఎవరైన డీజేలను ఏర్పాటు చేస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

డీజేలతో ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు

నడిగూడెం : గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో డీజేలు పెట్టి ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని స్థానిక ఎస్ఐ జి.అజయ్‌కుమార్ అన్నారు. మండలానికి చెందిన డీజేల ఆపరేటర్‌లతో ఆదివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఎస్ఐలు మల్సూర్, జగన్నాథం, తదితరులు ఉన్నారు.

మంచ్యాతండా మాజీ సర్పంచ్ మృతి


గురువయ్య (ఫైల్)

మఠంపల్లి : మండలంలోని మంచ్యాతండా గ్రామ మాజీ సర్పంచ్ వందనపు గురువయ్య (50) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆయన మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా మంజీనాయక్, స్థానిక మాజీ సర్పంచ్‌లు రాయసెల్, మీనాసక్రియా నాయక్, మాజీ ఎంపీటీసీ భక్షానాయక్ తదితరులు సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

నారమ్మ మృతికి ప్రొఫెసర్ల సంతాపం

చిలుకూరు : చిలుకూరు మాజీ ఎంపీటీసీ, ఉస్మానియా యూనివర్సిటీ పరిశోధన విద్యార్థి తలారి శ్రీనివాస్ తల్లి నారమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఆదివారం చిలుకూరులో జరిగిన ఆమె సంతాప సభలో వివిధ యూనివర్సిటీల మాజీ ఉప కులపతులు గోపాల్‌రెడ్డి, లక్ష్మీకాంత్ రాథోడ్, మాజీ రిజిస్ట్రార్ కృష్ణారావు, ప్రొఫెసర్లు కాశీం, గోవింద్, ఓయూ చీఫ్ వార్డెన్ డాక్టర్ శ్రీనివాస్, డైరెక్టర్ ప్రొఫెసర్ కొండా నాగేశ్వర్, డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, చిలుకూరు పీఏసీఎస్ చైర్మన్ అలసకాని జనార్దన్, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, వివిధ పార్టీల నాయకులు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

స్కావెంజర్ పోస్టులు భర్తీ చేయాలి

నేరేడుచర్ల : రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న స్కావెంజర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయ నాయుడు అన్నారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్‌లు లేకపోవడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులే గదులు ఊడ్చుతున్నారని తెలిపారు. చాలా పాఠశాలల్లో విద్యార్థులు తాగడానికి మంచినీటి సౌకర్యం, మూత్రశాలలు కూడా లేవని అన్నారు. నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓ రాజకీయ పార్టీ నాయకురాలు తన సొంత ఖర్చుతో స్కావెంజర్‌ను నియమించినట్లు తెలిపారు. సమావేశంలో సీపీఐ నాయకులు సింహాద్రి, సత్యం, శ్రీను ఉన్నారు.

వాడవాడలా గణనాథుడికి పూజలు


హుజూర్‌నగర్ రూరల్ : మట్టి గణపతికి పూజలు చేస్తున్న మాజీ సర్పంచ్ అన్నెం శిరీష, మహిళలు


హుజూర్‌నగర్ : వినాయక విగ్రహాలను కోలాట ప్రదర్శనతో ఊరేగింపుగా మండపాలకు తీసుకెళ్తున్న భక్తులు

కోదాడ : పట్టణంలో వినాయక చవితి ఉత్సవాలను భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. పట్టణంలో ప్రతిష్ఠించిన వినాయకులకు శని, ఆదివారాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నయానగర్‌లో మట్టి వినాయకుడికి ఆ వార్డు ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని 35 వార్డుల్లో దాదాపు 60 వరకు వినాయకుడి విగ్రహాలు ఏర్పాటు చేశారు.

వినాయకుడి మండపం వద్ద అన్నదానం..

హుజూర్‌నగర్ : వినాయక చవితి ఉత్సవాలను హుజూర్‌నగర్‌లో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వాడవాడలా ఏర్పాటు చేసిన మండపాల్లో వినాయకులను ప్రతిష్ఠించి ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

వైభవంగా గణనాథుల ఊరేగింపు

హుజూర్‌నగర్ : వినాయక చవితిని పురస్కరించుకుని శనివారం హుజూర్‌నగర్‌లో గణేషుని విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేశారు. ముందుగా మేళతాళాలు, కోలాటాల నడుమ విగ్రహాలను ఊరేగింపుగా మండపాలకు తరలించారు. కాగా, పట్టణంలో పూజా సామగ్రి దుకాణాల వద్ద భక్తుల సందడి నెలకొంది.

పూజల్లో పాల్గొన్న ఎస్ఐ దంపతులు

మునగాల : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. వాడవాడలా గణేష్ మండపాలు ఏర్పాటు చేసి విగ్రహాలు ప్రతిష్ఠించి పూజలు చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ పక్కన ఏర్పాటు చేసిన మండపంలో ఆదివారం స్థానిక ఎస్ఐ బి.ప్రవీణ్‌కుమార్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శివాలయంలో వినాయకుడికి పూజలు

పాలకవీడు : మండల వ్యాప్తంగా వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం గుడుగుంట్లపాలెం గ్రామంలోని శివాలయంలో కొలువైన వినాయకుడి విగ్రహానికి భక్తులు పెద్ద సంఖ్యలో పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బూషిపల్లి వెంకట్‌రెడ్డి, సైదాచారి, కిష్టిపాటి సత్యనారాయణరెడ్డి, మునగాల భాస్కర్ రెడ్డి, సత్యం, మనగాల సోమిరెడ్డి, ఆదిరెడ్డి రాఘవ రెడ్డి, సారెడ్డి లచ్చిరెడ్డి, సీతారాంరెడ్డి పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మండలంలోని పలు గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలను శని, ఆదివారాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గణపయ్యకు పూజలు చేశారు.

మఠంపల్లి : మండలంలో వినాయక చవితి వేడుకలను శని, ఆదివారాల్లో ఘనంగా నిర్వహించారు. ఆదివారం మట్టపల్లిలోని వేద పాఠశాలలో విద్యార్థులు గణపతికి పూజలు చేశారు. మట్టపల్లి క్షేత్రంలోని శివాలయంలో శ్రీగణపతి విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక అర్చనలు గావించారు. మఠంపల్లిలో ఆర్య వైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి, దేవాలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈఓ నవీన్, వేద పాఠశాల ప్రిన్సిపాల్ ఫణిశర్మ ఘనాపాటి, అర్చకులు దుర్గాప్రసాద్‌శర్మ, లక్ష్మీనరసింహమూర్తి, ఆర్య వైశ్య మహిళలు పాల్గొన్నారు.

వేపలసింగారంలో మట్టి గణపతికి..

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలో గణేష్ ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. వేపలసింగారంలో మాజీ సర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డి, రామాలయం రైడర్స్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో 5 అడుగుల మట్టి విగ్రహం ఏర్పాటు చేసి పూజలు చేశారు. యూత్ సభ్యులు, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండల వ్యాప్తంగా శనివారం వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గరిడేపల్లి, పొనుగోడు, సర్వారం, గానుగుబండ, గడ్డిపల్లితో పాటు పలు గ్రామాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

112 విగ్రహాల ప్రతిష్ఠ

చిలుకూరు : మండల వ్యాప్తంగా ఆదివారం వినాయకుల విగ్రహాల వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మండలవ్యాప్తంగా 112 వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు.

మోతె : వినాయక చవితిని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ప్రత్యేక మండపాలు ఏర్పాటు చేసి గణనాథులు ప్రతిష్ఠించారు. శని, ఆదివారాల్లో గణపయ్యకు ప్రత్యేక పూజలు చేశారు.

కోదాడరూరల్ : కోదాడ పట్టణం, మండలంలోని గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శని, ఆదివారాల్లో భక్తులు గణనాథులకు ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని గోపిరెడ్డినగర్‌లో కోదాడ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు ఎర్నేని వెంకటరత్నం బాబు వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. విజయగణపతి ఆలయం వద్ద గణనాథుడికి డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి పూజలు నిర్వహించారు.


కోదాడరూరల్ : గోపిరెడ్డినగర్‌లో పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు ఎర్నేని బాబు, తదితరులు


మఠంపల్లి : మట్టపల్లి శివాలయంలో..


మునగాలలో వినాయకుడికి పూజలు చేస్తున్న ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ దంపతులు


పాలకవీడు : గుడుగుంట్లపాలెం శివాలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు


నేరేడుచర్లలోని కోదండ రామాలయంలో..


గరిడేపల్లిలో పూజలు చేస్తున్న భక్తులు


చిలుకూరు: ఆంజనేయస్వామి ఆలయంలో..


మఠంపల్లి : మట్టపల్లి వేద పాఠశాలలో..

కట్టలకు మరమ్మతులు చేపట్టి నీరందించాలి

నేరేడుచర్ల : వర్షాల కారణంగా దెబ్బతిన్న కాలువ కట్టలకు వెంటనే మరమ్మతులు చేపట్టి ఆయకట్టులో సాగుకు నీరందించాలని డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు నార్లు పోసుకున్నారని, కానీ ఎడమ కాలువ కట్ట తెగిపోవడంతో నీటిని నిలిపివేయడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ చొరవ తీసుకొని నీటి విడుదలకు కృషి చేయాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అరిబంటి సురేష్‌బాబు, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, నాయకులు పిచ్చిరెడ్డి, చిట్యాల శ్రీను, సైదిరెడ్డి ఉన్నారు.

ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం ఇవ్వాలి

హుజూర్‌నగర్‌రూరల్ : ఇటీవల కురిసిన భారీ వర్షానికి పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 25 చొప్పున నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హుజూర్‌నగర్ మండలంలోని అమరవరంలో ఊర కుంట చెరువు కింద నీటమునిగి ఇసుక మేట వేసిన పంట పొలాలను రైతులతో కలిసి ఆదివారం ఆయన పరిశీలించి మాట్లాడారు. వరదలకు ధ్వంసమైన రహదారులకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఆయన వెంట రైతులు తెనే ధనయ్య, మైలబోయిన శివ, సైదులు, సత్యనారాయణ, శ్రీను ఉన్నారు.

ఆదమరిస్తే అంతే సంగతులు


రోడ్డు అంచున ప్రమాదకరంగా బావి

నడిగూడెం : నడిగూడెం మండల కేంద్రం నుంచి చాకిరాల గ్రామానికి కు వెళ్లే రోడ్డు వెంట వ్యవసాయ బావి ప్రమాదకరంగా ఉంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బావి వెంట రహదారి కుంగింది. దీంతో ఎదురెదురుగా వాహనాలు వస్తే పెద్ద ప్రమాదం సంభవించే అవకాశముంది. ఈ రహదారి వెంట నిత్యం ప్రజలు, స్కూల్ బస్సులలో విద్యార్థులు రాకపోకలు కొనసాగిస్తుంటారు. సంబంధిత అధికారులు రోడ్డు వెంట గోడ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రజాసేవలో భాగస్వాములు కావాలి


రిటైర్డ్ ఉద్యోగులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : విశ్రాంత ఉద్యోగులు సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, నేరేడుచర్ల క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి అన్నారు. గురుపూజోత్సవంలో భాగంగా వివిధ శాఖల్లో పని చేస్తూ రిటైర్డ్ అయిన ఉద్యోగులను ఆదివారం నేరేడుచర్లలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి ఎస్‌కె యూసుఫ్, సుందరి నాగయ్య, సీతారాంరెడ్డి, పోరెడ్డి శ్రీరాంరెడ్డి, విశ్వనాథ్, వెంకట్‌రెడ్డి, సైదులు, రాజు, రంగారెడ్డి, లక్ష్మారెడ్డి, సత్యనారాయణ, రంగారెడ్డి, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు పూర్ణచంద్రారెడ్డి, బండి బుద్ధారెడ్డి, శ్రీరామ్‌రెడ్డి, పాండురంగయ్య, శ్రీరాములు, వెంకటమ్మ తదితరులు ఉన్నారు.

రూ.2 లక్షలకు పైబడిన రైతు రుణాలు మాఫీ చేయాలి

మఠంపల్లి : ప్రభుత్వం రూ.2 లక్షలకు పైబడి ఉన్న రైతుల పంట రుణాలను వెంటనే మాఫీ చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు భూక్యా పాండు నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం మఠంపల్లిలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. భారీ వర్షాలకు పంట నష్ట పోయిన రైతులకు ఎకరాకు రూ.20 వేలు పరిహారంగా చెల్లించాలన్నారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి మాళోతు బాలునాయక్, జగన్‌మోహన్‌రెడ్డి, పాడిశెట్టి రాము ఉన్నారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న విభళాపురం వాగు


లోలెవల్ వంతెనపై నుంచి ప్రవహిస్తున్న వాగు నీరు

మోతె : వర్షాలకు వరద నీరు మండలంలోని రావిపహాడ్ గ్రామంలో గల పెద్ద చెర్వులోకి చేరి మత్తడి దూకుతోంది. దీంతో ఆ వరద దిగువన ఉన్న విభళాపురం గ్రామ గండ్ల చెర్వులోకి భారీగా చేరి చెర్వు పూర్తిగా నిండిపోయింది. దీంతో విభళాపురం మత్తడి దూకుతూ విభళాపురం- మామిళ్లగూడెం గ్రామాల మధ్య గల లోలెవల్ వంతెనపై ఉధృతంగా ప్రవహిస్తుండడంతో సుమారు నాలుగు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, మండల కేంద్రానికి వెళ్లే ప్రయాణికులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు.

ఎలియాస్‌రెడ్డి వర్ధంతి

మఠంపల్లి : క్రిబ్‌కో ఆర్‌జేబీ మాజీ మెంబర్, మఠంపల్లి పీఏసీఎస్ మాజీ చైర్మన్ గాదె ఎలియాస్‌రెడ్డి ప్రథమ వర్ధంతిని ఆదివారం స్థానికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ మాజీ చైర్మన్ సాముల శివారెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఆదూరి కిషోర్‌రెడ్డి, బచ్చలకూరి బాబు, అరుణాసైదులు, పిచ్చిరెడ్డి, ఎల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కోలుకుంటున్న తొగర్రాయి, కూచిపూడి


తొగర్రాయిలో విద్యుత్ లైన్‌లకు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

కోదాడరూరల్ : మండలంలోనిఅంతర్గంగ వాగు వరద ఉధృతికి గ్రామాల్లోకి నీరొచ్చి తీవ్రంగా నష్టపోయిన తొగర్రాయి, కూచిపూడి ప్రజలు ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారు. పూర్తిగా దెబ్బతిన్న ఇళ్లను తిరిగి నిర్మించుకునే అవకాశం లేకపోవడంతో బాధితులు ఇళ్లను అద్దెకు తీసుకుంటున్నారు. పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్ల బాధితులు ఇంటి మరమ్మతులు చేయించుకుంటున్నారు. ఇళ్లల్లోకి చేరిన బురదను తొలగించుకొని సామన్లను శుభ్రం చేసుకున్నారు. ఆయా గ్రామాల్లో అధికారులు, స్వచ్ఛందగా సంస్థలు, గ్రామస్తులు తమ వంతుగా అదుకునేందుకు ముందుకు వస్తున్నారు. పలు చోట్ల దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేస్తున్నారు. వరద ఉధృతికి విరిగిపడిన, కొట్టుకుపోయిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేసే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. పాక్షికంగా దెబ్బతిన్న పొలాలను కాపాడుకునేందుకు రైతులు ప్రయత్నాలు చేస్తున్నారు. వాగు ఉధృతి తగ్గడంతో ఇంకా నాట్లు పెట్టని రైతులు దుక్కులు దున్నుకుంటున్నారు.

ప్రజలను పట్టించుకోని ఉత్తమ్ దంపతులు

• మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్


మాట్లాడుతున్న బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడ : భారీ వర్షాలకు వారం రోజులుగా కోదాడ నియోజకవర్గంలో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతుంటే మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిలు పట్టించుకోవడం లేదని, ప్రజలను గాలికి వదిలేశారని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ విమర్శించారు. ఆదివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజలు తన కన్న బిడ్డలవంటి వారని పదేపదే చెబుతున్న ఉత్తమ్, పద్మావతిలు వారు కష్టాల్లో ఉంటే సహాయం అందించకుండా హైదరాబాద్‌లో సేదతీరుతున్నారని ఆరోపించారు. పాత గుడ్డలను పంపిణీ చేయడమే బాధితులకు సాయంగా చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. కాబోయే ముఖ్యమంత్రి అని చెప్పుకుంటున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో నష్టపోయిన వారికి వెంటనే నష్టపరిహారం అందించాలని కోరారు. కరోనా సమయంలో తాను ఇంటింటికీ తిరిగి బాధితులకు సాయం అందించానని తెలిపారు. సాగర్ ఎడమ కాలువ గండిని వెంటనే పూడ్చి పంటలను కాపాడాలని కోరారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు ఎస్‌కే నయీం, జానకి రామాచారి, నల్ల భూపాల్‌రెడ్డి, నాగరాజు, తాళ్లూరి శ్రీనివాస్, గట్ల కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

బస్సులు పునరుద్ధరించాలని ఆందోళన


ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు

హుజూర్‌నగర్ : కోదాడ నుంచి చింతిర్యాల మార్గంలో ఆర్టీసీ బస్సులు పునరుద్ధరించాలని రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఉస్తెల సృజన కోరారు. ఈమేరకు ఆదివారం చింతలపాలెంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కోదాడ రోడ్డులోని కందిబండ వద్ద బ్రిడ్జి కూలడంతో ఆర్టీసీ బస్సుల రాకపోకలు నిలిపివేశారని దీంతో ప్రయాణికులు గత పది రోజులుగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రత్యామ్నాయ మార్గాల్లోనైనా బస్సులు నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉస్తెల నారాయణరెడ్డి, మండల కార్యదర్శి చింతిరాల రవి, నాయకులు డి.అంకరాజు, బి.పద్మ, సీహెచ్.వీరబాబు, భాషా, జి.అంకయ్య, హైమావతి, సత్యం, నాగిరెడ్డి, లక్ష్మి, జయశంకర్, రామయ్య, సాయి, శ్రీను, లచ్చిరెడ్డి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

వరద సమస్యను పరిష్కరించాలని ధర్నా


మాధవరం - నేలమర్రి రహదారిపై ధర్నా చేస్తున్న కాలనీవాసులు

మునగాల : మండలంలోని మాధవరంలో గత శుక్రవారం కురిసిన భారీ వర్షానికి వరద నీరు హరిజన కాలనీలోకి రావడంతో సుమారు 50 ఇళ్లు మోకాళ్ల లోతు నీటిలో మునిగిపోయాయి. దీంతో శనివారం ఆ కాలనీవాసులు తమ సమస్యను పరిష్కరించాలని నేలమర్రి -మాధవరం రోడ్డుపై ధర్నా చేపట్టారు. భారీగా వర్షం వచ్చిన సమయంలో ఎగువ నుంచి వచ్చిన వరదనీరు నేలమర్రి రోడ్డుపై ప్రవహించి తమ కాలనీలోకి వస్తోందని, తక్షణమే సమస్యను పరిష్కరించాలని కోరారు. దీంతో తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఎస్ఐ బి.ప్రవీణ్‌కుమార్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని జేసీబీ సాయంతో రోడ్డును పగులగొట్టి గూనలు వేసి వరద నీరు పోయేవిధంగా చర్యలు చేపట్టారు. దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

వరద బాధితులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం


కోదాడరూరల్ : కూచిపూడిలో నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


కోదాడరూరల్ : మండలంలో వరద ముంపుకు గురైన తొగర్రాయి, కూచిపూడి గ్రామాల్లో బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. కూచిపూడిలో వరద బాధితులకు ప్రభుత్వం నుంచి మంజూరైన నిత్యావసర సరుకులను ఆదివారం ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. వరదకు నష్టపోయిన రైతులకు, ఇళ్లు కోల్పోయిన బాధితులకు తగిన నష్టపరిహారం అందజేసేందుకు అధికారులు వివరాలు సేకరించారని, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిలు ఆ గ్రామాల ప్రజలకు అన్ని విధాలుగా సహకరిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ సూరయ్య, పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఇర్ల సీతారాం రెడ్డి, అమరనాయిని వెంకటేశ్వరరావు, శెట్టి విజయ భాస్కర్, సుందర్‌రావు తదితరులు ఉన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ


నిత్యావసర సరుకులు అందజేస్తున్న కత్రం చారిటబుల్ ఫౌండేషన్ సభ్యులు

అనంతగిరి : మండలంలోని కిష్టాపురం గ్రామంలో వరద బాధితులకు కత్రం చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు, దుప్పట్లు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముడియాల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. గత కొద్ది రోజుల క్రితం కిష్టాపురం గ్రామం వరద ముంపుకు గురైన విషయం తెలుసుకున్న కత్రం చారిటబుల్ ఫౌండేషన్ నిర్వాహకులు, ఎన్ఆర్ఐ కత్రం అభిజ్ఞా శ్రీకాంత్‌రెడ్డి, పారిశ్రామికవేత్త కత్రం కిరణ్ కుమార్‌రెడ్డిలు రూ.3 లక్షలతో 160 కుటుంబాలకు నిత్యావసర సరుకులు, దుప్పట్లను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి, ఈదుల క్రిష్టయ్య, బుర్ర పుల్లారెడ్డి, వెంపటి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వరరావు, మట్టపల్లి శ్రీనివాస్‌గౌడ్, గునుకుల స్వరూపరెడ్డి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఇళ్లు కోల్పోయిన బాధితులకు వంట సామగ్రి అందజేత


కోదాడరూరల్ : బాధితురాలికి వంట సామగ్రి అందజేస్తున్న గీత, తదితరులు

కోదాడరూరల్ : మండలంలోని తొగర్రాయిలో భారీ వర్షానికి ఇళ్లు కోల్పోయిన లక్ష్మి, ధనలక్ష్మి, సుకన్యలకు మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు నర్సింగోజు గీత నిత్యావసర సరుకులతో పాటు వట సామగ్రిని అందజేశారు. బాధితులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సోమపంగు రాధాకృష్ణ, లైన్‌మెన్ వీరబాబు, నాగయ్య, రఫీ, రమేష్, మనోజ్‌కుమార్, సందీప్ తదితరులు ఉన్నారు.

స్నేహితుల చేయూత


ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

చిలుకూరు : మండలంలోని నారాయణపురం గ్రామ ఊర చెరువు కట్ట తెగి వరదకు గ్రామానికి చెందిన మోహన్‌రావు ఇల్లు, ఎయిర్ కంప్రెషర్‌తో సహా సామన్లు కొట్టుకుపోయి సర్వం కోల్పోయాడు. దీంతో అతనితో పాటు 1997– 98లో కలిసి పదవ తరగతి చదువుకున్న స్నేహితులు ఆదివారం మోహన్‌రావు కుటుంబాన్ని పరామర్శించి రూ.50 వేలు ఆర్థికసాయం అందించి చేయూతనందించారు. కార్యక్రమంలో స్నేహితులు రామయ్య, శ్యామ్‌బాబు, బాలసైదులు, నారాయణ, కృష్ణ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.